# రెండవ అనుబంధము

## 627

ప॥ అంధుడా రావా అరమరయేల అడుగోయేసయ్య! అయ్యో అడుగో యేసయ్య...

1. నీతిసూర్యుడు నిర్మలజ్యోతి – నిను వెలిగింపను నరుదెంచె
ఖ్యాతిగ సిలువలో కరములు జాచి – కన్నీనరొలుకుచు నినుపిలిచె...॥అం॥

2. మరణపుశక్తిని మార్కొనియేసు – మరణమునుండి జయ
మొందే పరమండలి తండ్రియు దూతలుగని – కరములెత్తి
జయధ్వనులిడిరె ॥అం॥

3. ధైర్యముచెడెను సృష్టికిని ఆ – దైవ మరణమును తిలకించా
ధైర్యము చెడెను – అధికారులకును – దాతను చేరను గరినంబా ॥

4. లోకపు జ్ఞానము వ్యర్థమని – యిక శోక మొందడి దినములని
జాగినయేల యేసును చేరి – జయమని పాడుము అభయమని ॥

5. పావనయేసుని పదముల చేరుము – పాపములను తొలగించు
నిదే జీవము నిచ్చును భావము మార్చును – దేవ దేవుని
కరుణ యిదే ॥అం॥

6. హల్లెలూయ పాటలు పాడుదము – ఆనందముతో ప్రభు
చాటుదము అలరాకడకై తలలెత్తుదము –ఆ ప్రభురాగా వెళ్ళుదము ॥అం॥

## 628

ప॥ ఆనందమానంద మాయెను – నాదు ప్రియకుమారుని యందు
॥మహదానం॥

అ॥ప॥ నా తనయునిమాట వినండి – శద్ద మొక్కటి
యా మేఘములో ఉద్భవించెనద్భుతముగ ॥మహదానం॥

1. ప్రేమించుచున్నావు నీతిని – దుర్నీతిని ద్వేషించినావు – నీవు –
అందుచే నీ తోటి వారికంటె – ఆనందతైలముతో తండ్రి
నిన్ను అధికంబుగా నభిషేకించెను ॥మహదానం॥



2. అంత్యదినముల యందున – ఆ వింతకుమారునిద్వారా –ఈ
మానవులతోడ మాట్లాడెను – సర్వమునకు తండ్రి తనయుని వారసునిగా
నియమించెను ॥మహదానం॥

3. తనయుండె ఆ తండ్రి మహమ – ఆ తత్వంబు రూపంబు తానె
ఆ – మహాత్మ్యమైనట్టి – మాటలచేత – సమస్తమును నిర్వహించు అందరిలో
అతి శ్రేష్టుండాయే ॥మహదానం॥

4. నీవు నాదు కుమారుడవు– నిన్ను ప్రేమించి కన్నాను – నేను –
నేడు దండిగ తనయుని ముద్దాడుడి నిండుగ వాని నాశ్రయించుడి రండి
రండి ధన్యులు కండి ॥మహదానం॥

5. విజ్ఞాన సంపద లెల్లను – ఆ సుజ్ఞానిలో గుప్తమాయెను– ఆ
సంతోషమును పరిశుద్ధత – సమాధానము నీతి శక్తియు
విమోచనమాయెను ॥మహదానం॥

6. అందరికన్న నీవెంతనో – అతి సుందరుడవై – యున్నావు నీవు –
నీ పెదవుల మీద పోయబడి – నిండి యున్నది దయారసము
నిన్నాశీర్వదించును తండ్రి ॥మహదానం॥

7. దివ్యరారాజై కుమారుడు – ఒక వెయ్యివర్షాలు పాలించును
మహా – అంతములేని రాజ్యమేలును – యెందరు జయంబు
నొందుదురో అందరును పాలించెదరు ॥మహదానం॥

## 629

పల్లవి : ఆనంద యాత్ర – ఇది ఆత్మీయ యాత్ర
యేసుతో – నూతన –యెరుషలేము యాత్ర ॥

1. యేసుని రక్తము – పాపముల నుండి విడిపించును
వేయినోళ్ళతో – స్తుతించినను – తీర్చలేము ఆ రుణమును ॥ఆనంద॥

2. రాత్రియు – పగలును – పాదములకు రాయి తగలకుండ
మనకు పరిచర్య చేయుట కొరకు – దేవదూతలు మనకుండగ ॥ఆనంద॥